# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 315 మంగళవారం | 02 జులై 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




2లో..

## ఉద్రిక్తంగా హెల్త్ యూనివర్సిటీ ముట్టడి

**అల్లైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థులందరినీ పాస్ చేయాలి**

**ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్**




వివరాలు 2లో..

# కల సాకారం






**ములుగు జిల్లా పేరు మార్పు**

**సమ్మక్క-సారక్క ములుగు జిల్లాగా నామకరణం**

**రేపు ప్రజాభిప్రాయ సేకరణ**

**గ్రామ సభల్లో అభ్యంతరాలు, సూచనల స్వీకరణ**

**మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ**

ములుగు జిల్లాతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా వాసుల కల సాకారం కానుంది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన పలు జిల్లాలకు ఆయా ప్రాంతాల్లోని ప్రఖ్యాత దేవుళ్ల పేరుతో కలిపి జిల్లా పేర్లు పెట్టారు. అదే విధంగా వీరత్వానికి ప్రతీకగా నిలిచి, గిరిజనుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న సమ్మక్క-సారక్క పేరును ములుగు జిల్లాకు పెట్టాలన్న వాదనలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాభిష్టం మేరకు ములుగు జిల్లా పేరును 'సమ్మక్క-సారక్క ములుగు' జిల్లాగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ములుగు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో అడుగు ముందుకు పడింది. మంత్రి ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ సూచనలతో పేరు మార్పుకు 29 జూన్, 2024న ములుగు జిల్లా పంచాయతీ అధికారి సర్క్యూలర్ జారీ చేశారు. జులై 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి ప్రజలనుంచి అభ్యంతరాలు, సూచనలు తీసుకోనున్నట్లు సర్క్యులర్ లో పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు మూడు భాషల్లో ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేయాలని సూచించింది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ సభల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రజలనుంచి ఏకాభిప్రాయం వస్తే జిల్లా పేరు మారుస్తూ గెజిట్ విడుదల చేయనున్నారు.

- వరంగల్ వాయిస్, ములుగు



2 లో..

## కొత్త చట్టాలపై అవగాహన

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



8లో

## 'సీతారామ'తో సస్యశ్యామలం

**రాజశేఖర్ రెడ్డి హయాంలోనే బీజం**

**రీడిజైన్ పేరుతో బీఆర్ఎస్ నిధుల దుర్వినియోగం**

**సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**



8లో

## ఎండోమెంట్ భూముల్లో.. సోలార్ విద్యుత్ ప్లాంట్లు

**ఆదాయం సమకూరేలా ప్రణాళికలు**

**శిథిల దేవాలయాలకు సీజీఎఫ్ నిధులు**

**దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

# కల సాకారం




## ములుగు జిల్లా పేరు మార్పు..!

### సమ్మక్క-సారక్క ములుగు జిల్లాగా నామకరణం

### రేపు ప్రజాభిప్రాయ సేకరణ

### గ్రామ సభల్లో అభ్యంతరాలు, సూచనల స్వీకరణ

### మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ

**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైన తర్వాత అధికారంలో ఉన్న అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరుతో జిల్లాల పునర్విభజన చేపట్టింది. ఇందులో భాగంగా పాత పది జిల్లాల స్థానంలో 31వ జిల్లాలను ఏర్పాటు చేశారు. అయితే ఆ తర్వాత కూడా మరికొన్ని జిల్లాల ఏర్పాటుకు డిమాండ్ రావడంతో 16 ఫిబ్రవరి 2019లో నారాయణపేట, ములుగు రెండు జిల్లాలను ఏర్పాటు చేసింది. దీంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 33 కు చేరుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తొమ్మిది మండలాలు, 174 గ్రామ పంచాయతీలు, సుమారు మూడు లక్షల జనభా కలిగిన ఈ ప్రాంతాన్ని ములుగు ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేశారు. అయితే ములుగు జిల్లా ఏర్పాటుకంటే ముందునుంచే సమ్మక్క-సారలమ్మ జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

### కాంగ్రెస్ సర్కార్‌లో సాకారం..

స్థానిక వన దేవతలైన సమ్మక్క-సారక్కల పేర్లతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ను



గత ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. దీంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు ములుగు జిల్లా పేరును సమ్మక్క-సారలమ్మ జిల్లాగా మార్చేందుకు ముందుకు వచ్చింది. స్థానిక మంత్రి సీతక్క సైతం జిల్లా పేరు మార్పుకోసం తన శక్తిమేర కృషి చేశారు. ఆమె చొరువతోనే ములుగు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు.

### అనేక పోరాటాలు..

జిల్లాల విభజన సమయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. ఆరంభం నుంచి ఈ జిల్లాను సమ్మక్క-సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. కానీ పేరు మార్పు ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు. ఈ క్రమంలో బుధవారం గ్రామసభ అనంతరం ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. దీంతో గెజిట్‌లో సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోదముద్ర లభిస్తుంది. పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతోంది. యూనేస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయం కూడా ఈ జిల్లాలోనే ఉంది. సమ్మక్క సారక్క దేవతల పేరు చెప్పగానే ములుగు జిల్లా గుర్తుకొస్తుంది. కాబట్టి సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఈ జిల్లా పేరును మార్చాలని స్థానిక ప్రజలు అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మంత్రి సీతక్క చొరవతో ఎట్టకేలకు ఆ కల నెరవేరబోతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్రిక్తంగా హెల్త్ యూనివర్సిటీ ముట్టడి

## అల్లైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థులందరినీ పాస్ చేయాలి

## ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాళోజీ నారయణ రావు హెల్త్ యూనివర్శిటీ పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 2022- 2023 విద్యాసంవత్సరం నుంచి బీఎస్సీ ఆలైడ్ హెల్త్ సెన్స్ కోర్సును ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఈ కోర్సుల్లో ప్రవేశాలు పోందిన విద్యార్థులు చదువులను యూనివర్సిటీ గాలికి వదిలేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు విమర్శించారు. కాళోజీ హెల్త్ యూనివర్సిటీ విద్యార్థులకు వారేం చదవాలో ఆల్మనాక్, అకడమిక్ క్యాలెండర్, సరైన కర్యుకులమ్ ప్రకటించకుండా, యూనివర్సిటీ అమలు చేయాల్సిన నిబంధనలు కూడా పట్టించుకోకుండా పేద విద్యార్థుల భవిష్యత్ నష్టం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో మొదటి బ్యాచ్ లో పరీక్షలు రాస్తే కేవలం 25 మంది మాత్రమే ఉతీర్ణత సాధించారని, మిగిలిన వారంతా ఫెయిల్ అయ్యారని విమర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 700 మంది ఆలైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థులతో కలిసి కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీని మంగళవారం ముట్టడించారు. గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఆలైడ్ హెల్త్ సైన్స్ కోర్సు నేడు అరకోరా వసతులతో క్లాస్ రూమ్ లేక సరైన భోజనా సదుపాయాలు, హస్టల్స్, తరగతులు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం సిలబస్ కూడా లేకుండా పరీక్షల నెల ముందు అందించడం విద్యార్థుల్లో 97శాతం మంది ఫెయిల్ అవడానికి కారణమైందని ఆరోపించారు. వెంటనే హెల్త్ యూనివర్సిటీ వీసీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు సరైన వసతులు అలాగే ప్రతి సంవత్సరం అకాడమిక్ క్యాలెండర్ ప్రకటించి కేటాయించిన సిలబస్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల ఉత్తీర్ణత 50శాతం మార్కులు కాకుండా 40శాతం పాస్ పర్సంటేజ్ గా నిర్ణయించాలని కోరారు. నాణ్యత గల బోధన సిబ్బంది నియమించాలని, దీనితోపాటు కోర్సుకు గుర్తింపు ఇచ్చి, స్కాలర్షిప్ లను ముఖ్యంగా హాస్టల్ వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థి ప్రతినిధుల బృందం యూనివర్సిటీ రిజిస్టర్ సంధ్యను కలిసి సమస్యలను వివరించడంతో సానుకూలంగా స్పందించిన రిజిస్టర్ ఈ సమస్యలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని అలాగే అత్యవసరంగా ప్రిన్సిపాల్స్ లతో మీటింగ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఒక వారం రోజుల గడువుతో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా విద్యార్థులు నిరసనను ముగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్, కె.అశోక్ రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష్య, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, చుక్క ప్రశాంత్, యారా ప్రశాంత్, లెనిన్ గువేరా, ఎస్ఎఫ్ఐ నాయకులు జస్వంత్, పరిమళ, వినోద్ కుమార్, అలైడ్ సైన్స్ విద్యార్థుల విద్యార్థి నేతలు శివ, కిషోర్, సింధు, శ్రీధర్, అన్వేష్, సాయికిరణ్, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాద కుమార్ అధ్యక్షతన మంగళవారం రైతు భరోసా అమలుపై మహా జనసభ రైతు అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిఓ నాగేశ్వర్ రావు విచ్చేసి మాట్లాడుతూ పేద, చిన్న, సన్న కారు రైతులకు పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం రైతు భరోసా పేరుతో సాయమందించనుందని, గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో పెట్టుబడి సాయం అందించినప్పటికీ దాని లోపాలను సరిచేయాలని దృక్పథంతో ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను తీసుకొని ఎవరికి రైతు భరోసా ఇవ్వాలి, ఎకరాకు ఎంత ఇవ్వాలి, ఏ రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ ఉత్పత్తిని బట్టి రైతు భరోసా ఇవ్వాలని,10ఎకరాల వరకు భూమి కలిగిన వారికి ఇవ్వాలని, ఎంత భూమి కలిగి ఉన్నా సాగు చేసిన భూమికే రైతు భరోసా ఇవ్వాలని, చెట్లు, గుట్టలు, రాళ్లు, పొదలు ఉన్న భూమికి ఇవ్వకూడదని, కుటుంబంలో ఎందరూ ఉన్న విడిగా ఎవరి పేరు మీద భూమి ఉంటే వారికి రైతు భరోసా వర్తింపజేయాలన్నారు. కేవలం కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇవ్వకూడదని భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో రాజిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు రొండి రాజు, జాలిగపు వనమాల, బొడ్డు శోభ, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీలో ఊడిపోతున్న సీలింగ్

### పట్టించుకోని అధికారులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలోని రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన సీలింగ్ ఎప్పుడు ఊడి పడుతుందో అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో మహబూబాబాద్ మెడికల్ కళాశాల నిర్మాణాన్ని చేపట్టారు. హడావుడిగా నిర్మాణ పనులు చేయడం వలన నిర్మాణ పనులలో నాణ్యత లేమి కారణంగా సీలింగ్ ఊడి పోతూ ఉంది. ఊడిన సీలింగ్ కు పలుమార్లు మరమ్మతులు చేపట్టిన, అలాగే ఊడి పోతూ ఉండడం వలన కళాశాలలోని విద్యార్థులకు సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు. ఇప్పటికైనా సీలింగ్ ఊడి పోకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు సంబధిత శాఖ అధికారులకు విన్నవించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ లకావత్ తెలిపారు.

## ఎయిడెడ్ టీచర్లకు ఒకటో తేదీనే జీతాలు అందించాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ ఎయిడెడ్ ఇస్లామియా హైస్కూల్‌లో ఎయిడెడ్ టీచర్స్ సదస్సులో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎయిడెడ్ టీచర్స్ జాక్ కన్వీనర్ ఎంఏకే తన్వీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల అందరూ ఉద్యోగులకు 1న జీతాలు పొందుతున్నారు. కానీ ఒక్క ఎయిడెడ్ టీచర్స్ మాత్రమే 1న జీతాలు పొందటం లేదు, కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి 1వ తేదీన జీతాలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన జాక్ ముఖ్య సలహాదారులు డాక్టర్ ఎస్.వీరయ్య, జాక్ ఈసీ సభ్యులు బి.మల్లారెడ్డిలను ఎయిడెడ్ టీచర్స్ జాక్ పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం వారు చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జాక్ కో కన్వీనర్ ఏ.శ్రీధర్, సభ్యులు జె.స్వామి, డి. శ్రీలత, డి.రవీందర్, బి.పూర్ణచందర్, డి.అశోక్, నియమతుల్లా, నయీం, మల్లేశం, సీతారామ చార్యులు, ఏఐటీపీ జిల్లా అధ్యక్షులు ఎంకే నజ్మోద్దీన్, కేఎం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా.. కాంగ్రెస్ చేయూత

### పీఏసీఎస్ ఛైర్మన్ చల్లా తిరుపతయ్య



**వరంగల్ వాయిస్, కాటారం :** రైతాంగానికి ఎల్లవేళలా అండదండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అందులో భాగంగా రైతు భరోసా కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మంథని శాసనసభ్యులు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో రైతన్నకి, అన్నదాతకు అన్ని విధాల ఆదుకుంటామని మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు చల్లా తిరుపతయ్య స్పష్టంగా పేర్కొన్నారు. మంగళవారం మహాదేవపూర్ పీఏసీఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతన్నకు దిశా నిర్దేశం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాదేవపూర్ సహకార శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సంఘ అధ్యక్షుడు చల్లా తిరుపతయ్య అధ్యక్షతన జిల్లా సహకార అధికారి డి.శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా సలహాలు, సూచనలపై ప్రత్యేక సర్వ సభ్య సమావేశం సంఘం కార్యవర్గ సభ్యులు, ఎంపీపీ బి.రాణిబాయి, జడ్పీటీసీ గుడాల అరుణ, ఏఈఓలు, సీఈఓ కుమ్మరి రాజబాబు, సిబ్బంది పలిమెల, మహాదేవపూర్ మండల రైతులు పాల్గొని రైతు భరోసాపై పలు సూచనలు, అభిప్రాయాలు ఇచ్చి సమావేశాన్ని విజయవంతం చేశారు.

# శామ్యూల్ హానిమన్‌కు ఘన నివాళి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హెూమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ వర్ధంతి మంగళవారం ఓరుగల్లు హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ (ఓహెచ్ఎంఎ), ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతి ఫిజిషన్స్ (ఐఐహెచ్ పీ) ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఓరుగల్లు హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కే. సుధాకర్ రావు హెూమియో వైద్య పితామహుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నామసాని రాంబాబు మాట్లాడుతూ హెూమియో వైద్యాన్ని ప్రజలకు అందించి డాక్టర్ శామ్యూల్ హనీమన్ మానవాళికి గొప్ప మేలు చేశారన్నారు. ఈ హెూమియో వైద్య విధానంలో వ్యక్తి శారీరక, మానసిక, వ్యాధి లక్షణాలను పరిగణలోకి తీసుకోని అవే లక్షణాలు కలిగిన హెూమియో మందును ఎన్నుకొని చికిత్స చేస్తారన్నారు. తద్వారా ఆధునిక యుగంలో వచ్చే ఎన్నో రకాల వ్యాధులు హెూమియో మందులతో నయం చేయబడుతున్నాయని తెలిపారు. అనంతరం ఐఐహెచ్ పీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓహెచ్ఎంఏ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ హెూమియో వైద్యం దినదినం అభివృద్ధి చెందుతుందని, ఇంకా ప్రజల్లోకి పోవాలనే ఉద్దేశంతో నిత్యం ఫ్రీ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేడు చాలామంది ప్రజలు రోజు రోజుకు హెూమియో వైద్యాన్ని ఆదరిస్తున్నారని, ఒక వినూత్న విప్లవాత్మకత వైద్య విధానాన్ని డాక్టర్ హానిమన్ అవిష్కరించి ప్రజలకు అందించడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్, ఐఐహెచ్ పీ, ఓహెచ్ఎంఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ బి.పవన్ కుమార్ పాల్గొని డాక్టర్ హనీమన్‌కు నివాళులు అర్పించారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రమాదవశాత్తు మరణించిన కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి తోటి సిబ్బంది చేయూతనందించారు. మంగళవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఫిక్స్డ్ డిపాజిట్ సంబంధించి పాస్ బుక్ అందజేశారు. ఇటీవల గూడూరులో లారీ ప్రమాదంలో మరణించిన ధనసరి పాపారావు (2018 బ్యాచ్ )కు చెందిన తోటి ఉద్యోగులు తమ సహెూద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయానికి వచ్చి రూ.2లక్షల 25 వేలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు. వారు సేకరించిన డబ్బుతో పాపారావు పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఈ పాలసీకి సంబంధించిన పాస్ బుక్ ను మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్, చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, 2018 బ్యాచ్ సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ అధికారులతో ఎమ్మెల్యే జీఎస్సాఆర్ సమీక్ష



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం ఎండోమెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమేష్ రావు, ఏఈ దుర్గాప్రసాద్, భూపాలపల్లి డివిజన్ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీక్షలో అధికారులతో నియోజకవర్గంలోని పలు దేవాలయాలపైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చర్చ జరిపారు. ముఖ్యంగా రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయ అభివృద్ధి, చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలోని నాపాక ఆలయ అభివృద్ధితో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి సంబంధించి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నదని, అందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచించారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### తహసీల్దార్‌కు బీజేవైఎం మండల శాఖ వినతి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువ మోర్చా శాఖ పిలుపు మేరకు రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు తీర్చాలంటూ వర్ధన్నపేట బీజేవైఎం మండల అధ్యక్షుడు చెంగల సురేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ మాట్లాడుతూ నీళ్లు–నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కాబట్టి, మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్లమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలీఫై చేయాలి, గ్రూప్–2, గ్రూప్–3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేసి చేసి నూతన తేదీలను ప్రకటించాలి. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలి. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెం.46ను వెంటనే రద్దు చేయాలన్నారు. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతుల అభిప్రాయాల మేరకే రైతు భరోసాపై నిర్ణయం

## డీసీఓ నాగేశ్వరరావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రైతు భరోసా పథకంపై రైతులు వెలిబుచ్చిన అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పిస్తామని హనుమకొండ జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం హసన్ పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పీఏసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు రైతు భరోసా పథకంపై తెలిపిన అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని సంఘంలోని రైతులు పీఏసీఎస్ సేవలను పొంది ఇటు సంఘ అభివృద్ధికి, రైతు అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమావేశంలో పాల్గొన్న రైతులు అందరూ వారి అభిప్రాయాలను తెలిపారు. మెజార్టీ రైతులు 10 ఎకరాల సాగు భూమికి రైతు భరోసా పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు 10 ఎకరాలకు పైగా సాగుభూమి ఉన్న పది ఎకరాల వరకు మాత్రమే రైతు భరోసా వర్తింపజేయాలన్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్ చెల్లించే వారికి, ప్రభుత్వ ఉద్యోగులకు, లాభదాయకమైన రాజ్యాంగ పదవులలో ఉన్న ప్రజాప్రతినిధులకు రైతు భరోసా ఇవ్వవద్దన్నారు. సాగుకు పనికిరాని భూములు గుట్టలు, వాగులు రోడ్డు నిర్మాణంలో పోయిన స్థలాలకు కెనాల్ పరిధిలో పోయిన స్థలాలకు రైల్వే లైన్ల కింద పోయిన భూములకు ఇంటి నిర్మాణం జరిగిన తర్వాత ఉన్న స్థలాలకు రియల్ ఎస్టేట్ లేఔట్లకు, నాన్ లేఔట్లకు రైతు భరోసా పథకం ఇవ్వవద్దని, పలు రైతులు వారి అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల వ్యవసాయ అధికారి అనురాధ పీఏసీఎస్ డైరెక్టర్లు వీసం కరుణాకర్ రెడ్డి, వెల్దండి రమేష్, బంద రవీందర్ రెడ్డి, మెట్టు జానకి, బుర్ర చేరాలు, చెంచు విజేందర్, పీఏసీఎస్ సీఈవో శ్రీనివాసరెడ్డి, నోడల్ అధికారి సత్యానందం, హసన్ పర్తి, ఎల్లాపూర్, సీతంపేట, చింతగట్టు, అనంతసాగర్, మడిపల్లి, సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొని సలహాలు సూచనలు తెలిపారు.

# విద్యుత్ ఉత్పత్తిలో రాష్టంలో కేటీపీపీది మొదటి స్థానం



**వరంగల్ వాయిస్, గణపురం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ విద్యుత్ చరిత్రలో 200 రోజులు నిర్విరామంగా ఉత్పత్తి చేసిన కేటీపీపీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ ముస్త్యాల సిద్దయ్య ఆధ్వర్యంలో కేటీపీపీ రెండవ దశ 600ఎండబ్ల్యూ యూనిట్ 200 రోజులు నిర్విరామంగా విద్యుత్ ఉత్పత్తిని సాధించి తెలంగాణ రాష్ట్రంలో కేటీపీపీని మొదటి స్థానం లో నిలబెట్టుటకు కష్టపడి భాగస్వామ్యులైన అధికారులకు, ఇంజినీర్లకు, అకౌంట్స్, ఫైర్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్, ఓ అండ్ ఎం, ఆర్టిజన్ కార్మికమిత్రులందరికీ రెండవ దశ సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రకాశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిద్దయ్య గారు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని, ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు కూడా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు, అధికారులు, ఇంజినీర్లు, ఉద్యోగులు, కార్మికులు, అర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ములుగు రోడ్డు జంక్షన్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నుమకొండ జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు అంతా కలిసి తెలంగాణ ఉద్యమం పాల్గొన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు నిధులు నియామకాలు జరుగుతాయని ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. గత ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగ వ్యతిరేక విధానాలతో ముందుకు పోయింది కనీసం ఈ ప్రభుత్వమైనా విద్యార్థులను, నిరుద్యోగులను పట్టించుకుంటుందంటే గాలికి వదిలేసింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్యం మీద, లిక్కర్ మీద ఉన్న సోయి నిరుద్యోగుల మీద లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలలో మీరు ఇచ్చిన హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. అదేవిధంగా గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులు పెంచాలని, గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో 1:100 అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేయాలి, ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ్, జోనల్ ఇంచార్జులు అరుణ్, హరిచరణ్, గాంధీ రోహిత్, ప్రధ్యుమ్, శ్రీశాంత్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలపై స్పందించండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం నిరుద్యోగ సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించి వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని తహసీల్దార్ కు నిరుద్యోగ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ఎర్రగొల్ల భరత్ వీర్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై పలు డిమాండ్లను వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం సీనియర్ నాయకులు సీఎస్ఆర్ వర్మ, అరుణ్, సాయి, విఠల్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన పేద విద్యార్థులకు ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2023-24 మార్చి నెలలో నిర్వహించిన వార్షిక పరీక్షలలో విద్యార్థులకు పదో తరగతి పరీక్ష సామాగ్రిని అందించడం జరిగింది. అదే సమయంలోవచ్చే ఏడాది నుంచి 10వ తరగతి పరీక్షల్లో 10/10 ఉత్తీర్ణత సాధించిన మెరిట్ విద్యార్థులకు "సమైక్య వ్యాక్ ఫౌండేషన్" తరపున పై చదువుల ప్రోత్సాహానికి కొంత ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులైన ధర్మపురి సురేందర్, కందుకూరి అక్షిత్ అనే ఇద్దరు పేద విద్యార్థులకు వారి పై చదువుల ప్రోత్సాహం నిమిత్తం ఒక్కొక్కరి రూ. 12 వేలు చెక్కును ఆర్థిక సహాయంగా "డాక్టర్ వన్నాల వెంకటరమణ", ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమక్షంలో అందించారు. ఇరువురు విద్యార్థులు రాబోయే రోజులలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆకాంక్షించారు. గత 17 సంవత్సరాలుగా "వన్నాల అరవింద్ కుమార్" స్థాపించిన సమైక్య వ్యాక్ పౌండేషన్ ద్వారా సుమారుగా 700 పై చిలుకు కుటుంబాలకు నెలకు 10 కిలోల నాణ్యమైన బియ్యం, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన అనాథ పిల్లలకు తమ చదువులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు స్కూల్, కాలేజీ ఫీజులు కడుతూ, ఎందరో అనాథ పిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఇంకా పిల్లలకు పుస్తకాలు, నోట్ బుక్స్, పరీక్ష సామాగ్రినిస్తూ, పేద పిల్లలను చదువుకు ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వన్నాల వెంకటరమణతో పాటు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, స్థానిక బీజేపీ సీనియర్ నేతలు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, మెరుగు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# 7న గ్రామ గ్రామాన జెండా ఎగరవేయాలి

## ఎమ్మార్పీఎస్ నాయకుడు ఏకు శంకర్ మాదిగ



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఈ నెల 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండాను గ్రామ గ్రామాన ఎగరవేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, నడికుడి మండల ఇంచార్జి ఏకు శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ నిర్మాణం ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షుడిగా కొడపాక నరేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా బొల్లె బాబు మాదిగ, ఉపాధ్యక్షులుగా కోడపాక శ్రవణ్, కోడిపాక రాజు మాదిగలు, ప్రధాన కార్యదర్శిగా ఇనుగాల లోకేష్ మాదిగ, కార్యదర్శిగా గజ్జి రాజేష్ మాదిగ, కొడపాక విజయ మాదిగ, ప్రచార కార్యదర్శిగా కోడెపాక ప్రదీప్ మాదిగ, కోశాధికారిగా బరిగల వెంకటేష్ మాదిగ, గౌరవ సలహాదారులుగా ఇనుగాల అరుణ్ మాదిగ, ఇనుగాల సదానందం మాదిగ, ఇనుగాల కిషోర్ మాదిగ, గజ్జి చిరంజీవ మాదిగలు, కార్యవర్గ సభ్యులుగా బరిగల నాగరాజు మాదిగ, ఇనుగాల సాంబయ్య మాదిగ, కోడెపాక మహేందర్ మాదిగ, ఇనుగాల శ్రీనివాస్ మాదిగ, ఇనుగాల కరుణాకర్ మాదిగ, ఇనుగాల సుమన్ మాదిగలు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన నూతన కమిటీల నిర్మాణం, ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ మాదిగ యువకులు, నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పోలీసులు

## జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అనునిత్యం ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల వెలికి తీసే జర్నలిస్ట్ బోగోజు సురేష్ అకాల మరణం చాలా బాధాకరమని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. గత 6 నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి మంగళవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా పోలీస్ సిబ్బంది సైతం మరో రూ.5000 అందజేసి మేము సైతం అంటూ భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిత్యం వార్తలను వెలికి తీస్తూ సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ముందుకు సాగే సురేష్ హఠాన్మరణం చెందడం విచారకరమన్నారు. సురేష్ మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని, వారికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని, తమ వంతుగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వారికి ఎప్పుడూ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్, రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఎల్ఓసీ మంజూరు



**వరంగల్ వాయిస్, కాటారం (మహాముత్తారం):** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలంలోని గండికామారం గ్రామానికి చెందిన గండి ప్రశాంత్ కు రూ.70,000 వేల ఎల్ఓసీ మంజూరుచేసి ఇప్పించారు. మంగళవారం మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం గండి కామారం గ్రామానికి చెందిన గండి ప్రశాంత్ కు వేరికోస్ వీన్స్‌కి సంబంధించిన (70,000 ఎల్ఓసీ) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కోసం మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే ముఖ్య మంత్రి సహాయ నిది ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ.70 వేల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులకు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## యూనివర్సిటీ తప్పులకు విద్యార్థులను బలి చేస్తారా

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అల్లైడ్ హెల్త్ సెన్స్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 700 మంది అల్లైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థులతో కలిసి కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన అల్లైడ్ హెల్త్ సైన్స్ కోర్సు నేడు అరకొరా వసతులతో క్లాస్ రూమ్ లేక సరైన భోజనా సిబ్బంది లేక కనీసం సిలబస్ కూడా పరీక్ష చివర్లో అందించడం విద్యార్థుల్లో 97శాతం మంది ఫెయిల్ అవడానికి కారణమైందని ఆరోపించారు. వెంటనే హెల్త్ యూనివర్సిటీ వీసీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు సరైన వసతులు అలాగే ప్రతి సంవత్సరం అకాడమిక్ క్యాలెండర్ ప్రకటించి కేటాయించిన సిలబస్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల ఉత్తీర్ణత 50 శాతం మార్కులు కాకుండా 40శాతాన్ని పాస్ పర్సంటేజ్ గా నిర్ణయించాలని నాణ్యత గల బోధన సిబ్బంది నియమించాలన్నారు. దీంతో పాటు స్టైఫెండ్ లేదా స్కాలర్షిప్ లను ముఖ్యంగా హాస్టల్ వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థి ప్రతినిధుల బృందం రిజిస్ట్రార్ ను కలిసి సమస్యలను పరిపూర్ణంగా వివరించడంతో సానుకూలంగా స్పందించిన ఆయనఈ సమస్యలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని, అలాగే అత్యవసరంగా ప్రిన్సిపాళ్లతో మీటింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఒక వారం రోజుల గడువుతో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా విద్యార్థులు నిరసనను ముగించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్, హనుమకొండ వరంగల్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, చుక్క ప్రశాంత్, యారా ప్రశాంత్, లెనిన్, గువేరా, అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు జస్వంత్, పరిమళ వినోద్ కుమార్, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



**వరంగల్ వాయిస్, కాటారం (కాళేశ్వరం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రావిటీ కాలువలో పడి ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలియ వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా చింతలపల్లి గ్రామానికి చెందిన నాయితం శేఖర్ (28) అనే వ్యక్తి అత్తగారిల్లు అయిన మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి ఆదివారం వచ్చినట్లు సమాచారం. కాగా, సోమవారం నీటి ప్రవాహం లేని గ్రావిటీ కాలువలో శవమై కనిపించడం కలకలం రేపింది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మహాదేవపూర్ స్టేషన్ ఇంచార్జి ఎస్సై చక్రపాణి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రమబద్ధీకరణపై కనికరమేదీ.?

### ఎన్‌హెచ్‌ఎం సంఘం నేత రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ వైద్యారోగ్య విభాగం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) సేవలు అందజేస్తున్న ఉద్యోగులు సర్వీస్ చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎన్ హెచ్ఎం (ఏఐటీయూసీ) కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నాఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా విధులు నిర్వర్తిసున్నా పర్మినెంట్ కావడం లేదని, నగరంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో వీరు అందించే వైద్య సేవలకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. రాత్రింబవళ్లు వీరి సేవలను వినియోగించుకుంటున్న అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదని . ఈ పథకంలో చాలా సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకపోవడంతో కొందరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురు వుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 17514 మంది విధులు నిర్వహిస్తున్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 4000 మందికి అన్యాయం చేసిందని 510 జీవోలో వెంటనే సవరణ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వ అధికారులను, వైద్య ఆరోగ్యశాఖ (ఎండీ), కమిషనర్ ఆర్.వి కర్ణన్, ఎమ్మెల్సీలను, 21 మంది ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపీలకు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వైద్యా ఆరోగ్య శాఖ దామోదర్ రాజనర్సింహ కలిసి ఇప్పటికే వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కానీ, ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు. కాబట్టి, ఉద్యోగుల అందరూ త్వరలో సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవనున్నారు. కనీసం ముఖ్యమంత్రి స్పందించి జాతీయ ఆరోగ్య మిషన్ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రేవూరి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలోని చెరువు కట్ట కోతకు గురై ప్రమాదకరమైన స్థితిలో ఉన్న విషయం తెలుసుకొని మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆత్మకూర్ చెరువును అధికారులు, రైతులతో కలిసి సందర్శించారు. సుమారు రెండు కిలోమీటర్ల పైగా ఉన్న చెరువు కట్ట వెంబడి స్వయంగా నడిచి కోతకు గురైన కట్టను, దెబ్బ తిన్న తూములను, మత్తడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు చెరువు మండలంలోని అతిపెద్ద చెరువు అని, ఈ చెరువు కింద సుమారు 1000 ఎకరాలు పంటలు రైతులు సాగు చేస్తారని, ఆత్మకూర్, కామారం, చౌల్లపల్లి గ్రామాలతో పాటు అనేక గ్రామాల రైతుల పంటలకు ఉపయోగపడుతుందని, మత్స్య కార్మికులకు ఈ చెరువు జీవనాధారంగా ఉందన్నారు. గత సంవత్సరం నుంచి చెరువు కట్ట కోత గురై ఉన్నదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చెరువు కట్ట మరమ్మతు మనులు సకాలంలో చేయకపోవడం వల్లె నేడు చిన్న వర్షానికి గండ్లు పడి తెగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన పంటలు దెబ్బతినడమే కాకుండా కామారం గ్రామంతో పాటు ఇతర గ్రామాలు కూడా మునిగిపోయే ప్రమాదం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కట్ట శాశ్వత పరిష్కారం కోసం అధికారులు నివేదికలు తయారుచేసి తనకు అందించాలని, తాను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కార చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అయినందున ఆత్మకూర్ చెరువు కట్టకు తాత్కాలిక మరమ్మతులు త్వరగా ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు రాజకీయ అవగాహన లేదు

### కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా నగరంలో తట్టెడు మట్టిపోయలేదని, వారికి ఓరుగల్లుపై చిత్తశుద్ధి ఉంటే కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తామంటే ఎందుకు మాట్లాడలేదని కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు అన్నారు. జెండా మార్చంగానే గొంతు మారింది, కళా తోరణంపై పోరాడింది మేము, కాంగ్రెస్ నాయకులు చవటలు, దద్దమ్మలుగా వ్యవహరిస్తున్నారు. ఎందుకంటే నగరానికి ఈ వారు తెచ్చిన నిధులు ఎన్ని, ముఖ్యమంత్రి వస్తే నగరానికి వరాలు ఇస్తారు.. దాని మీదే మా పార్టీ మాజీ ఎమ్మెల్యేలు నిధుల గురించి ప్రశ్నించారని, దానికే ఉలికిపాటు ఎందుకన్నారు. ముఖ్యమంత్రి కేవలం ప్రైవేట్ ఆస్పత్రి ఓపెనింగ్ వచ్చారు తప్ప, జిల్లా అభివృద్ధి సమీక్షించేందుకు రాలేదని ఎద్దేవా చేశారు. కనీసం వరదల మీద చర్చలేదని, వారు మేము చేసిన పనులపై చర్చించారే తప్ప, నగరానికి కొత్తగా చేసింది ఏమీ లేదన్నారు. రివ్యూ మీటింగ్ పెట్టారు కానీ, నిధుల విడుదల ఊసే లేదని, కాంగ్రెస్ నాయకులకు దమ్ము ఉంటే నిధులు తేవాలన్నారు. అబద్ధాల పునాది మీద కాంగ్రెస్ పార్టీ పెరిగింది, అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ నాయకులవి ప్రజల తరపున మాట్లాడే మొఖాలా, వారికి నగరం మీద కనీస అవగాహన ఉందా, వరంగల్ బిడ్డలు కాదా.. కొట్లాడారా, మీరు ముఖ్యమంత్రి ని నిధులు అడిగారా, కాంగ్రెస్ నాయకుల కబ్జాలను బయటకు తీస్తాం, వారి చరిత్రలు అందరికి తెలుసన్నారు. నగరం పై మీకున్న విజన్ ఏందని, మీకు రాజకీయ పరిపక్వత లేదని విమర్శించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, రంజిత్ రావు, చెన్నం మధు, దివ్యారాణి రాజు నాయక్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ఉడతల సారంగపాణి, ఖుద్దూస్, సంపత్ రెడ్డి, కనకరాజు, పరుశురాములు, బండి రజినీకాంత్ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు వీరేందర్, సౌరం రఘు, బైరపాక ప్రశాంత్, వీరస్వామి, రంజిత్, మహమూద్, సుమన్ పాల్గొన్నారు.

## టీఎస్ఆర్ జేసీ, కేజీబీవీలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, వేలేరు :** మండలంలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల కస్తూర్బా గాంధీ పాఠశాలలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలోని వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిలోని బియ్యం, ఇతర సరుకులను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంబంధిత వర్కర్లకు, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులను వెంటనే ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. పాఠశాల గ్రౌండ్ అంతా చిత్తడిగా పిచ్చిమొక్కలతో నిండి ఉందని వెంటనే విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు వీలుగా గ్రౌండ్ ను చదును చెయాలనీ సూచించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో సరిపడా గ్రౌండ్ లేనందున సరిపడా భూమిని సేకరించి కొనుగోలు చేయాలనీ అలాగే గ్రౌండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వీటితో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా పాఠశాలలకు తాగునీరు అందించడంతో పాటు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సరిపడా నీరు అందుబాటులో ఉండే విధంగా అదనపు బోర్ వెల్ ఏర్పాటు చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడివో, సీఐలు ప్రతీ వారం పాఠశాలలను తనిఖీ చేయాలని, అలాగే పాఠశాల పరిసరాలలో ఆడపిల్లలకు ఇబ్బంది కలిగే విధంగా పోకిరిలు, ఆకతాయిలు అల్లర్లు చేయకుండా గస్తీ కాయాలని ఆదేశించారు. పాఠశాలాల పరిసరాల్లో అల్లరిమూకలు తిరిగినట్లు తెలిస్తే ముందుగా పోలీస్ అధికారులపై, పాఠశాల సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు, అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో, ఎంపీడీవో, సీఐ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే పర్మిట్లు ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పాత పద్ధతిలోనే కర్రకు సంబంధించిన పర్మిట్లను ఇవ్వాలని, కొత్తగా నిర్వహిస్తున్న ఆన్ లైన్ పద్ధతి వల్ల ఆలస్యం జరిగి కర్ర వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వరంగల్ సామిల్లర్ల అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా సామిల్లర్ల అసోసియేషన్ సమావేశం వరంగల్ ములుగు రోడ్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో జరిగింది. జూన్ 1వ తేదీ నుంచి కొత్తగా అమలు చేస్తున్న ఆన్ లైన్ పర్మిట్ల పద్ధతి నెల రోజుల్లోనే విఫలమైనట్లుగా తేల్చారు. అంతకుముందు నిర్వహించిన ఆన్ లైన్ సేల్ తరహాలోనే ఈ పద్ధతిలో కూడా అనేక సమస్యలు వచ్చాయని వాటి వల్ల పర్మిట్లకు ఆలస్యం జరగడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సామిల్లర్ల అసోసియేషన్ హనుమకొండ వరంగల్ కాజీపేట నగర అసోసియేషన్ ప్రతినిధులు గడ్డం చంద్రమౌళి, సతీశ్, సుదర్శన్, సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్, కాటారం (మహాదేవపూర్):** మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహాదేవపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో మొత్తం ఎంత మంది వైద్యులున్నారు, విధులకు హాజరైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంతమంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్ర శేఖర్ ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం హాస్పిటల్ లోని ఆపరేషన్ థియేటర్, డయాలిసిస్ సెంటర్ ఓపీ విభాగాన్ని పరిశీలించారు. హాస్పిటల్ లో వైద్య పరికరాలకు అలాగే మౌలిక సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని సంబందిత వైద్యాధికారులను ఆదేశించారు. మండలం పరిధిలోని ప్రతి మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని ఖాళీ ప్రదేశంలో పండ్లు, పూల మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తయారు చేయాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే కాలమని సిబ్బంది నిబద్దతతో పని చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఏ సమయంలో ప్రజలు అత్యవసర సేవలకు వస్తారో తెలియని పరిస్థితి కాబట్టి అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సీజన్ లో డెంగీ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున అంటువ్యాధులు ప్రబలే గ్రామాల్లో అత్యవసర వైద్యసేవలు నిర్వహించి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే విధంగా వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. అనంతరం మండలంలోని మెట్ పల్లి, ఎస్సీ కాలనీలో మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరుగకుండా నిరంతరాయంగా పనులు జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్న పిల్లలతో కొద్ది సేపు ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు అందించే పోషక పదార్థాలు పరిశీలించి బాలామృతం ప్యాకెట్ ను బాలింతకు అందించారు. కాళేశ్వరం నుంచి, కుంట్లమ్ గ్రామానికి వెళ్లే రహదారి పరిశీలించి 5 కిలో మీటర్ల మేర పాడైనందున అట్టి రోడ్డు నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయ నివేదికలు అందచేయాలని సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన ఉన్నందున చేపట్టే కార్యక్రమ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్, తహసీల్దార్ ప్రహ్లాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ డీఈ సాయిలు, ఏఈ రవీందర్, మహాదేవపూర్ సీడీపిఓ, రాధిక, ఎంపీపీ రాణిభాయ్, ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదాల్ల శరత్ అన్నారు. మంగళవారం ఖిలా వరంగల్ మండలంలోని రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ మండలంలో ఉన్న రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో అరకొర మౌలిక సదుపాయాలు ఉన్నాయని, మొత్తం 23 మంది టీచింగ్ పోస్టులు అవసరం ఉంటే ప్రస్తుతం 17మంది టీచింగ్ స్టాఫ్ మాత్రమే ఉందని, 6 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు స్పందించి రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మౌటం శివకుమార్, సంతోషం అభిరామ్, ప్రభాస్ పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**వరంగల్ వాయిస్, కన్నాయిగూడం :** అధికారులు వరద నీటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కన్నాయిగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మొక్కను నాటి నీళ్లు పోశారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ లో పెద్దఎత్తున మొక్కలను నాటి "వన మహోత్సవం" కార్యక్రమం విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. మేడిగడ్డ అన్నారం బ్యారేజీలలో గోదావరి నది వరద నీటిని నిలువ చేసే అవకాశం లేకపోవడంతో ఈ వర్షాకాలంలో నేరుగా దాని ప్రభావం సమ్మక్క సారలమ్మ (తుపాకులగూడెం బ్యారేజ్) పై ఉంటుంది. కాబట్టి, స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి నది వరద నీటిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద నీటిపై ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించడం కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణా హాని లేకుండా అధికారులు సమయ సందర్భాన్ని బట్టి సమయస్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. వరదలు సంభవిస్తే వెంటనే లోతట్టు ప్రాంతాల నుంచి ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో నాలుగు బోట్స్ సిద్ధంగా ఉన్నాయని, అదనంగా మరో రెండు బోట్స్ కు తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించుటకు ఇప్పటికే వైద్య అధికారులకు ఐసీడీఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఎంతమంది పిల్లలు వస్తున్నారు. ఎంతమందికి పౌష్టికాహారం అందిస్తున్నారు అనే వివరాలు నమోదు చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు త్వరలోనే ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ తుపాకుల గూడెం బ్యారేజ్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా బ్యారేజ్ కు 59 గేట్లు ఉన్నాయని, కేపాసిటీ 6.94 టీఎంసీ, ప్రస్తుతం 32 గేట్లు ఓపెన్ చేయనైనదని 0.76 టీఎంసీ వాటర్ ఫ్లో అవుతుందని ఇర్రిగేషన్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం ముప్పనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పర్శిలించారు. అనంతరం కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బంగారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సమ్మక్క, వైఎస్ ఎంపీపీ భాస్కర్, మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, తహసీల్దార్ సలీం, ఎంపీడీఓ అనిత, ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీఓ, ఎంఈఓ, సీడీపీఓ, ఏఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి పీఎస్‌ను సందర్శించిన డీసీపీ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ పి.రవీందర్ మంగళవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, సిబ్బందికి వాటిని పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో అన్ని రికార్డులను పరిశీలించి, తగు సూచనలు చేశారు. అలాగే కొత్త చట్టాల గురించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆన్ లైన్ వచ్చే ఇబ్బందులు ఏమైనా ఉంటే అధికారులకు వెంటనే తెలియ పరచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ ఈ.శ్రీనివాస్, ఎస్ఐ జి.వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మతి స్థిమితం లేని మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** చెన్నారావుపేట మండలానికి చెందిన ఇట్టబోయిన ఎల్లమ్మ భర్త ఎల్లయ్య అనే మహిళ కు మతి స్థిమితం లేనందున గత రెండు నెలల నుంచి హనుమకొండలో తిరుగుతుండటంతో అనుమానంతో హనుమకొండ పోలీసులు గమనించి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి ఎల్లమ్మ కూతురు ఐన నానబాల కవిత భర్త నాగరాజు యూనివర్సిటీ పరిధిలో ఉంటారని పోలీసులు విచారించి మంగళవారం ఎల్లమ్మ ను కూతురు నానబాల కవితకు హనుమకొండ పోలీసులు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఇన్ స్పెక్టర్ సతీష్, ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 39 వ డివిజన్ లోని దళిత, మైనార్టీ బస్తీలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదాసు రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఫాదర్ కొలంబియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ మెడికేర్ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ "అత్తే భగీరథ్ ఆధ్వర్యంలో వారు, వారి వైద్య బృందం 200 మంది పేదలకు ఉచిత పరీక్షలు నిర్వహించి, ఉచిత గుండె పరీక్ష చేసి వారికి మందులు అందజేశారు. మాదాసు రాజు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి ధ్యేయమని, పేదలు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను దళిత బస్తీలో ఇంకా కొన్ని చేపడతానని పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారికి వారి హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం చేస్తానని (డాక్టర్ భగీరథ్) చెప్పడంతో స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిలకర వీరస్వామి, సతీష్, స్థానిక మహిళలు, పురుషులు, వృద్ధులు పాల్గొన్నారు.

# ఘనాపాటి.. రమణారెడ్డి





## మాటల్లో మాధుర్యం.. చూపులో కరుణ ఆయన సొంతం

## ప్రజా సేవలో మూడున్నర దశాబ్దాలు

## పని చేసిన ప్రతిచోట ప్రశంసలు

## సబ్ ఇన్ స్పెక్టర్‌గా పదవీ విరమణ

- గడ్డం కేశవమూర్తి

**మల్లె సౌరభం ఎలాగైతే దాగదో.. ఉత్తమ సేవలందించిన అధికారుల వన్నె కూడా ఏమాత్రం తగ్గదు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం ములుగు జిల్లా మంగపేట సబ్ ఇన్ స్పెక్టర్ కోట రమణారెడ్డి. 2024 జూన్ 30న పదవీ విరమణ పొందిన ఆయన సర్వజన శ్రేయోభిలాషి. మాటల్లో మాధుర్యం.. చూపులో కరుణ కలిగిన ఆయన ప్రతిదీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు. విధి నిర్వహణలో ఘనాపాటిగా పేరు గడించిన కోట రమణారెడ్డి.. పనిచేసిన ప్రతిచోట ప్రజా ప్రతినిధులు, అధికారుల ప్రశంసలు పొందారు. స్వతహాగా కబడ్డీ క్రీడాకారుడైన రమణారెడ్డి షటిల్, హెమ్మర్ త్రో క్రీడల్లో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొని అనేక పథకాలు సాధించడంతోపాటు పోలీసుల కీర్తిని విస్తరింపజేశారు.**

### విద్యార్థి దశ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో 1963 జూన్ 2న కోట రాధమ్మ–నరసింహారెడ్డి దంపతులకు రమణారెడ్డి జన్మించారు. విద్యార్థి దశలోనే ఆయన 11 మే, 1986న అనురాధను వివాహం చేసుకున్నారు. అచ్యుత్ రెడ్డి, అన్వేష్ రెడ్డి ఇద్దరు కుమారులు. ఉన్నత విద్యలు అభ్యసించి అమెరికాలోని ఫ్లోరీడాలో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు. రమణారెడ్డి ప్రాథమిక విద్య దుంపిల్లపల్లి, తిరుమలగిరిలో కొనసాగింది. పదో తరగతితో పాటు, ఐటీఐని పెద్దపెల్లిలో పూర్తి చేశారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి చేసి ఉద్యోగ ప్రస్థానం మొదలు పెట్టారు.

### ఉద్యోగ ప్రస్థానం..

1989లో రమణారెడ్డి పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించారు. శిక్షణానంతరం ములుగు జిల్లా నార్లాపూర్ లో తొలుత ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. తరువాత హనుమకొండ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. 1993లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది మిల్స్ కాలనీకి వెళ్లారు. కాకినాడలో సివిల్ సప్లై శాఖలో కొంతకాలం సేవలు అందించారు. ఆ తర్వాత ములుగు, మట్టేవాడ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. అలాగే కొంతకాలం హనుమకొండలో స్పెషల్ బ్రాంచిలో పనిచేశారు. అనంతరం 2013లో ఏఎస్ఐ గా ప్రమోషన్ పొంది మరిపెడ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. అక్కడ నుంచి బదిలీపై భూపాలపల్లి సీసీఎస్ కు వచ్చారు. 2019లో ఎస్సైగా పదోన్నతి పొంది పాలపల్లి, టేకుమట్లలో పనిచేశారు. 2022లో జీవో 317 ప్రకారం బదిలీపై నిర్మల్ కు వెళ్లారు. తరువాత అక్కడ నుంచి హనుమకొండ ఇంటలిజెన్స్ విభాగానికి ఆ తర్వాత ములుగు జిల్లా స్పెషల్ బ్రాంచ్ కి బదిలీపై వెళ్లారు. 2023 జూన్ 22 నుంచి మంగపేటలో సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించారు. మూడున్నర దశాబ్దాల పోలీస్ ఉద్యోగంలో పనిచేసిన ప్రతిచోట ప్రజల మన్ననలు పొందారు. రమణారెడ్డి ఉత్తమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2006లో ఉత్తమ సేవా పథకాన్ని అందజేసింది. ఏ జిల్లాలో పనిచేసిన ఆయన విధి నిర్వహణలో తన మార్కును ప్రదర్శించారు. భూపాలపల్లి జిల్లా టేకుమట్లలో ఎస్సైగా పనిచేసే బదిలీపై వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు ఊరేగించి బ్యాండ్ మేళాలతో సాగనంపారు. అంతేగాక ఎడ్ల బండ్లపై ఊరేగించారు.

### పదవీ విరమణ..

పోలీస్ శాఖలో గత మూడున్నర దశాబ్దాలుగా వివిధ స్థాయిల్లో సేవలందించిన కోట రమణారెడ్డి సోమవారం ఎస్సైగా ఉద్యోగ విరమణ చేశారు. ఏటూర్ నాగారం ఏఎస్పీ మహేష్ బాబాసాహెబ్, సీఐ శ్రీనివాస్, ఎస్సై టీవీఆర్ సూరితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎస్సై రమణారెడ్డి ప్రస్థానం స్ఫూర్తిదాయకమంటూ వారు కొనియాడారు. ఆయన మనందరికీ స్ఫూర్తి ప్రధాత అని పేర్కొన్నారు.



### ఘన సన్మానం..

మూడున్నర దశాబ్దాలుగా అంకితభావంతో విధులు నిర్వహించి ఎస్సైగా ఉద్యోగ విరమణ పొందిన షటిల్ క్రీడాకారుడు కోట రమణారెడ్డిని హనుమకొండ జేఎన్ఎస్ లో ఘనంగా సన్మానించారు. టీబీఏ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో షటిల్ క్రీడాకారులంతా ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని టీబీఏ బాధ్యులు బొద్ది రెడ్డి ప్రభాకర్ రెడ్డి , కామెడి పవన్, గడ్డం కేశవ మూర్తి అన్నారు. రమణారెడ్డికి పూలమాలవేసి శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగ సేవలు అందించడం గొప్ప అవకాశం అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన మీరు ప్రశాంతతతో కుటుంబంతో కలిసి జీవించాలని సూచించారు. ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో షటిల్ కోచ్ కూరపాటి రమేష్, పోరిక విజయ్ కుమార్, బాలకృష్ణ, పీచు రాజిరెడ్డి, వైవి రాజేందర్, సుద్దాల సంపత్, కోమాకుల మధుకర్, కొత్తగట్టు సుధాకర్, పావుశెట్టి శ్రీధర్, తమ్మడపల్లి రాజు, సురభి కిరణ్, దేవేందర్ రెడ్డి, చల్ల రాజు, అరుణ్, కృష్ణ, తిరుపతి, తౌటమ్ సంతోష్, వీసం మహేందర్ రెడ్డి, చంటి, వెంకటస్వామి, సంపత్, రాజు ప్రసాద్, వేణు సుమన్, రాజమోహన్, పోల్ రాజు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.









# ఎండోమెంట్ భూముల్లో..
# సోలార్ విద్యుత్ ప్లాంట్లు





**ఆదాయం సమకూరేలా ప్రణాళికలు**

**శిథిల దేవాలయాలకు సీజీఎఫ్ నిధులు**

**దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** దేవాదాయ భూముల పరిరక్షణతోపాటు ఆదాయ సముపార్జనే లక్ష్యంగా దేవాదాయ శాఖ భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అధికారులకు ఆదేశించారు. ఆదాయంలేని, శిథిలావస్థకు చేరుకున్న దేవాలయాల పురోగతికి కామన్ గుడ్ ఫండ్ నిధులు వెచ్చించి సార్థకతను చేకూర్చాలని అధికారులకు సూచించారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో దేవాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించి, భక్తులకు సౌకర్యాల కల్పనతో పాటు తెలంగాణ సంస్కృతిని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బోనాల జాతర నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి బోనాల పోస్టర్, క్యాలెండర్ ను మంత్రి ఆవిష్కరించారు. సెక్రటేరియట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో దేవాదాయ భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, బోనాల ఉత్సవాలకు నిధుల మంజూరు, కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధులు తదితర అంశాలపై మంత్రి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, అడిషనల్ కమిషనర్ లు జ్యోతి, కృష్ణవేణి, డిప్యూటి కమిషనర్ రామకృష్ణారావు, అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, ఎస్సీ మల్లికార్జున్ రెడ్డి, డీఈ ఓం ప్రకాశ్, ఈఈ కనకదుర్గా ప్రసాద్, రెడ్కో నుంచి ప్రాజెక్ట్ డైరక్టర్ బీవీ రామకృష్ణ, జనరల్ మేనేజర్ జీవీస్వీ ప్రసాద్, సీజీఎఫ్ కమిటీ ఇతర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### సోలార్ ప్లాంట్ల ఏర్పాటు..

ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ సహకారంతో తెలంగాణలో సాగు చేయని, ఆర్థికంగా ఉపయుక్తంగా లేని భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు విధివిధానాలను రూపొందించాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖను ఆదేశించారు. ఇలా ఉత్తత్తి చేసిన విద్యుత్ ను డిస్కమ్ లకు విక్రయించడం ద్వారా దేవాదాయ శాఖ భూముల పరిరక్షణతో పాటు ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు తెలంగాణ వ్యాప్తంగా అవకాశమున్న దేవాదాయ భూములను గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దేవాలయాల ఉపరితలాలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు పరిశీలించాలని సూచించిన మంత్రి సురేఖ, ప్రాథమికంగా భద్రకాళి దేవాలయం, యాదగిరి గుట్ట దేవాలయాలపై ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు దిశగా కార్యాచరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాలయాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలనే దాతలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు సహకారం అందించే దిశగా ప్రోత్సహించాలన్నారు. తద్వారా దేవాలయాలకు విద్యుత్ ఉచితంగా లభించడంతో పాటు, ఆదాయం కూడా సమకూరుతుందన్నారు. ఈ నిధులతో దేవాలయాల అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టేందుకు వీలవుతుందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను అనుసరించి పంచాయత్ రాజ్ శాఖ, రెడ్ కో, టీఎస్ డిస్కమ్స్ లతో చర్చించి సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు మార్గదర్శకాలను రూపొందించాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు.



# ‘సీతారామ’తో సస్యశామలం

**రాజశేఖర్ రెడ్డి హయాంలోనే బీజం**

**రీడిజైన్ పేరుతో బీఆర్ఎస్ నిధుల దుర్వినియోగం**

**సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఖమ్మం జిల్లా ప్రజల కలల ప్రాజెక్ట్ సీతారామ ప్రాజెక్ట్ అని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డోర్నకల్ మండలంలోని మున్నేరు వాగుపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ డాక్టర్ రాంచంద్రు నాయక్, కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, కలెక్టర్ అద్వైథ్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. రీడిజైన్ పేర గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని, దీంతో గత ఐదేళ్లుగా పనులు నత్తనడకన సాగాయని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్ట్ పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో గోదావరి జలాలు పరుగులు పెట్టాలన్న లక్ష్యంతో అప్పటి రాజశేఖర్ రెడ్డి రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ జలయజ్ఞం పేరుతో సుమారు 2.75 లక్షల ఎకరాల సాగుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. ఇందులో భాగంగా 70 టీఎంసీల సామర్థ్యంతో భద్రాద్రి కొత్తగూడెంలో మూడు లక్షల ఎకరాలు, ఖమ్మంలో నాలుగు లక్షల ఎకరాలతో పాటు మహబూబాబాద్ జిల్లాల్లో 2.5 లక్షల ఎకరాలకు సాగు నీరు అందేలా కాంగ్రెస్ ఈ ప్రాజెక్ట్ రూపకల్పన చేసిందన్నారు. గోదావరి, కృష్ణా రెండు నదులు, రెండు బేసిన్ల మధ్య రెండు పంటలు పండితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారటమే కాకుండా 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

### యుద్ధప్రాతిపదిక పనులు..

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే పట్టుదలతో యుద్ధప్రాతిపదికన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడం కోసం అధికారులతో ఇటీవలే రివ్యూ మీటింగ్ ఎర్పాటు చేశామని మంత్రి పొంగులేటి పెర్కొన్నారు. దమ్మపేట మండలం గండుగులపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో నిధుల సమస్యతో పాటు భూ సేకరణ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, లింక్ కెనాల్స్, రైల్వే రోడ్ క్రాసింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు పారేలా పాలేరు లింక్ కెనాల్ ను పూర్తి చేసి జిల్లా అంతటా సాగు నీటి కష్టాలు తీరుస్తామని హామి ఇచ్చారు. ఏన్కూరు రెగ్యులేటర్ వరకు కాల్వలు పూర్తి చేస్తే నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ద్వారా సత్తుపల్లి ప్రాంతానికి, బోనకల్ బ్రాంచ్ కెనాల్ ద్వారా వైరా, మధిర నియోజకవర్గాలకు గోదావరి జలాలు పారేలా అధికారులకు సూచనలు చేశామన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సాగు నీరు అందించే ఈ ప్రాజెక్ట్ మొదటి లిఫ్ట్, మూడో లిఫ్ట్ పరిశీలించి ట్రైల్ రన్ చేశామన్నారు. నాగార్జున సాగర్ ఆయకట్టలో 1.55 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించటంతో పాటు మీడియం ప్రాజెక్ట్ వైరా, లంకా సాగర్ క్రింద ఉన్న చెరువుల అధునీకరణకు రూ.100 కోట్లు ఖర్చు చేసి రైతులకు వ్యవసాయ నీరందించి ఈ ప్రాంత రైతన్నల రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, కోఆర్డినేటర్ కాలం రవిందర్ రెడ్డి, కాసం శేఖర్, హనుమా, భాస్కర్, శంకర్, ఫరీద్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై అవగాహన

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ వాయిస్, క్రైం :** దేశవ్యాప్తంగా సోమవారం నుంచి అమలవుతున్న నూతన క్రిమినల్, న్యాయ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ముమ్మర ప్రచారం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నూతన క్రిమినల్,న్యాయ చట్టాలతో రూపొందించిన క్రిమినల్ మేజర్ యాక్ట్స్ పుస్తకాలను పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీపీ మంగళవారం ప్రారంభించారు. అనంతరం పలువురికి పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నూతన నేర చట్టాల ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం అందించడంతోపాటు సమయం ఆదా అవుతుందన్నారు. ఈ నూతన నేర చట్టాలపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించే విధంగా తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రచారం జరిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ రాగ్యానాయక్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, దేవిడ్‌రాజు, ఇన్ స్పెక్టర్లు శ్రీధర్‌రావు, సంజీవ్, ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# నిరుద్యోగంపై గళమెత్తిన బీజేవైఎం

**సమస్య పరిష్కరించాలంటూ తహసీల్దార్‌కు వినతి**



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం గళమెత్తింది. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల్లో నిరుద్యోగులు మోసానికి గురయ్యారని ఆరోపించారు. ఈ మేరకు బీజేవైఎం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తీల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీజేవైఎం ధర్మసాగర్ మండల అధ్యక్షుడు గాజ శ్యాంసుందర్, బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు గాజు వెంకటేష్, ఏరుకొండ సాంబరాజు, రాజేందర్, రాచర్ల సాంబరాజు, శ్రావణ్ లతో కలిసి వినతి పత్రం అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపిందని ఆరోపించారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోందని విమర్శించారు. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తోందని ఆరోపించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com